


How beautiful it is to see the Cover page ...and the nice script..this time it's in a different style and very attractive with 2 parrots..your editorial is "excellent" and I can't agree more with what you said...one should read..I have a habit of reading Editorial First and it's the strength of a Magazine..Thanks for reminding us..

***Jaya SeethamRaju, Australia***

Thank you very much for sending May Month Issue of "KOUMUDI". As usual cover page verse is superb. It identified the attitude of humans,"how you feel,so it appear". Sri. Y.Nageswara Rao(Film Director) came out of hibernation after a long time. Though I know him personally, it is thrilling to read his experiences through your magazine. My wishes to him and your effort to bring out such persons is laudable.
With best of my regards,

***P.S.Narayana(Sattibabu), Hyderabad***

You will be surprised to know that nomally I dont read Koumudi, (as any magazine) except to scan through it. More so, my articles.This holds good to my films as well.I am not telling this as a virtue, but as a habit.
But I happened to read the article on Ravooru Satyanarayana Rao garu as I am writing a column mentioning his name. It came very handy to me to quote his daughter, whom my wife remembers still. She tells me that she wept when she left Chittoor to her Inm-law's place in 1961!, as she was the only friend, then, to my wife. She must be my wife's age now. Can you check up with her? Ask her if she remember her.I am quoting her and your magazine in my Sakshi Column.

***With Best Regards***
***Gollapudi Maruti Rao***

Very glad to receive these issues month after month, with so much new and high quality content. Your editorial and the cover page messages are especially wonderful and practical. This month's cover message especially touched my heart, and I wanted to let you know. Please keep up the good work.
Hope you and Kanti garu are doing well.

***Dr. Ravishankar Gundlapalli, Saratoga***

Thanks for announcing my book on our website. Till now, I received over 20 e-mails, requesting the book :-)

***Dokka Srinivasa Phani Kumar, Atlanta***

నా అవార్డు గురించి వ్రాసినందుకు కృతజ్ఞతలు. చాలా బాగా వ్రాశారు. ప్రతీ నెలా, కథా, శీర్షికలూ డిజైనింగ్‌లో నూతనత్వం ఉండేలా శ్రద్ధ తీసుకుంటున్నారు. మీకు కాంతి గారికీ అభినందనలు. రాగానే, సహజంగానే నా నవల, తరువాత మిగిలిన నవలలు చదివేసి...ఆ తర్వాత కథలకి వస్తాను. మళ్ళీ బద్ధకిస్తానని గబగబా రాసేస్తున్నాను. ‘సజీవ బంధాలు ‘ కథ చాలా బాగుంది. నేటి తల్లిదండ్రుల కథ ఇది. మా వంటి ప్రతివారూ అనుభవిస్తున్న వ్యధ. "ఇక్కడికొస్తే అక్కడంటారు..అక్కడున్నంతసేపూ ఇక్కడంటారు.." మా పిల్లలు సరదాగా అన్నా..ఇలా ఎన్నాళ్ళూ అనిపిస్తుంది. ముఖ్యంగా చివరి వాక్యం "చెట్టు గుళ్ళో ధ్వజస్తంభంగా ఉండడానికంటే చెట్టుగా ఉండడనికే ఇష్టపడుతుంది.." ఎంత అద్భుతమైన పోలిక..! డాక్టర్ రమణారావు గారికి అభినందనలు.

***మంథా భానుమతి***

మే నెల కౌముది సంచికలో "ఆషామాషీ"గా రావూరు గారి గురించి వారి తనయ "తటవర్తి జ్ఞాన ప్రసూన" గారి ద్వారా తెలియ చేశారు. చాలా మంచి ఆ లోచన. సాహితీ వినీలాకాశంలో ధ్రువతార మన కౌముది. అందుకే ఇంతమంచి వ్యాసం ప్రచురితమైంది. సాహిత్యం మీద అభిమానమున్న వారు తప్పక చదవవలసిన వ్యాసం ఇది.

*నాయుడు రమణ, బొబ్బిలి, విజయనగరం జిల్లా*

మీరు నిర్వహించిన కథా పోటీలలో బహుమతులు వచ్చిన కథలు చదివాము. మృత్యుంజయుడుగారి 'చివరకి మిగిలేది' గుండెలని పిండేసింది. ఎక్కువ ఉపన్యాసాలూ, చర్చలూ లేకుండా అనంతమైన వేదాంత సారాన్ని చిన్న చిన్న సంఘటనలద్వారా తెలియచేసిన రచయితగారిని అభినందించి తీరాలి. ఎంతో స్థితప్రజ్ఞుడననీ, మృత్యువుని సైతం చిరునవ్వుతో ఆహ్వానించగలననీ చెప్పిన రామం, భార్య విషయం వచ్చే సరికి బేలగా మిగిలిపోయాడు. అవును జీవితంలో చివరికి మిగిలేది 'బంధాలు - అనుబంధాలు' మాత్రమే. అన్ని విధాలా ప్రత్యేక బహుమతికి అర్హమైనదిగా అనిపించిందీ కథ.

*కాకాని శుభప్రియ, డిట్రాయిట్*

'చివరకు మిగిలేది' కథ సరళంగా, సూటిగా, స్పష్టంగా ఉంది. కథలోని సన్నివేశాలు కళ్ళముందు కదలాడి నట్లున్నాయి. స్నేహితుడు 'నేను వీడ్కోలు తీసుకుంటున్నాను. ఇక తిరిగి రాను..' అన్న భావనలో ఉండి కూడా చాలా మామూలుగా జీవితాన్ని సాగించడం చూసిన కథకుడి కళ్ళల్లో నీళ్ళు ఉబికాయి అన్న దృశ్యం మనసుల్ని కదిలించింది. చాలా సార్లు నిజంగా బాధపడే వారి కంటే వారి బాధని గమనించిన వారిలో ఎక్కువ స్పందన ఉంటుంది. అదే. మానవత్వపు మధుర బంధాలే చివరకు మిగిలేది. ఇంత మంచి కథని అందించి మా మనసుల్ని కదిలించిన కౌముదికి ధన్యవాదాలు.

*గరికిపాటి విశ్వేశ్వరం, గౌహతి, అస్సాం*

ఇటీవల కౌముదిలో వస్తున్న కథల్లో కరుణ రసం కొట్టవచ్చినట్లు కనబడుతోంది. ఈ కథలు చదువుతుంటే మనసు వర్షానంతరం కొండచరియలా అనిపిస్తోంది. కళ్ళు చెమరుస్తున్నాయి. మనసు తీయటి బాధతో మూలుగుతుంది. ఈ నెల బహుమతి కథలుగా ప్రచురించిన కథలు రెండూ కూడా ఈ కోవకి చెందినవే. మనుషుల మధ్య బంధాలకి పెద్దపీట వేసిన కథ 'చివరకు మిగిలేది' ఐతే, మనుషులే కాదు పశువులు, చెట్లు, ఇళ్ళు, పరిసరాలు..అన్నింటితోనూ 'సజీవ బంధాలు' ఉంటాయని రెండో కథ తెలియచేసింది. రెండు కథలూ ముగిసేసరికి నా కళ్ళు సెలయేళ్ళయ్యాయి. ఎందుకో తెలీదు ఇండియాలోని మా నాన్న గారికి ఫోన్ చేసి మాట్లాడాను.

*ఏచూరి బసవపూర్ణ ప్రసాద్ , మియామి, ఫ్లోరిడా*

చెట్టు గుళ్ళో ధ్వజ స్థంభంగా ఉండడానికంటే, చెట్టుగా ఉండడానికే ఇష్టపడుతుంది ..ఎందుకంటే పచ్చదనం దేవుడి సమక్షంలో రాదు. పుణ్యం వస్తుందేమో కానీ ధ్వజస్థంభంగా నిలవడవం వల్ల తాను పెంచుకున్న సజీవ బంధాలని చెట్టు నిలుపుకోలేదు. అందుకే దానికి బంధాలే ముఖ్యం - ఎంత చక్కటి సత్యం...ఎంత ఉదాత్తమైన కథా చిత్రణ..! 'సజీవబంధాలు' రచయిత డా.కె.వి.రమణా రావు గారికి హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాం.

*అమంచర్ల శ్రీవాణి , రాజమండ్రి*

'నవ్వినా ఏడ్చినా కన్నీళ్ళే వస్తాయి..' అన్నాడొక సినిమా కవి. 'కౌముది' మాకు ఇలాంటి అనుభవాలనే చూపిస్తోంది. డొక్కా శ్రీనివాస ఫణికుమార్ గారి 'టేకిట్ ఈజీ', చిట్టెన్ రాజు గారు 'అమెరికాకమ్మ' కథలు చదివి నవ్వీ, నవ్వీ కళ్ళవెంబడి నీళ్ళు వచ్చాయి. 'చివరకు మిగిలేది' , 'సజీవ బంధాలు', ' జడబిళ్ళ' కథలు చదివి భారంతో కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగాయి. ఒకదానికొకటి పోటీ పడిన కథల్లో 'జడ బిళ్ళ' లో తీసుకున్న ఇతివృత్తం చాలా సున్నితంగా మనసుల్ని కదిలించేలా ఉంది. మురళీకృష్ణ గారి కలంనుంచీ మరిన్ని ఉదాత్తమైన కథలని ఆశిస్తున్నాము.

*చలసాని కృష్ణప్రసాద్ , సింగపూర్*

'సజీవ బంధాలు' కథలో ఎంతోమంది స్పృశించిన - పెద్దలూ సంతానం వద్ద ఉండడం - అనే అంశాన్ని కొత్తకోణంలో చాలా ప్రతిభావంతంగా చిత్రించారు. అర్థరాత్రి పూట మావయ్య నిద్రలేచి, లాంతరు పట్టుకుని వచ్చి, పూజ గదిలోకి వెళ్ళి పాత జ్ఞాపకాలని వివరించడం అన్న దృశ్యం హైలైట్...!

*రాచకొండ సత్యమూర్తి, సికింద్రాబాదు*

'గృహప్రవేశం' కథలో రచయిత్రి ఏమి చెప్పదలుచుకున్నారో తెలియలేదు. పెద్దవాళ్ళు ఇల్లు కట్టుకోడానికి చాలా శ్రమ పడ్డారు, పిల్లలకి శ్రమ వుండదు అనా? ఏమో..కాస్త గందరగోళంగా అనిపించింది. కథలో ఒక్కసారి ప్రస్తావనకి వచ్చే పాత్రలకి కూడ పేర్లు పెట్టడం వల్ల కన్ఫ్యూజన్ ఎక్కువైంది.

*వై.వి.ఎస్.రాములు, వరంగల్*

గృహప్రవేశం - కథ ఏదో స్వానుభవంలా అనిపించింది. కథలో 'కథ' లోపించింది. అనవసరమైన వివరాలు కథా గమనాన్ని కుంటుపడేలా చేసాయి.

*అన్నే మోహనరామ్, చెన్నై*

మే సంచికలోని అనువాద కథ 'గడియారం' సున్నితంగా ఉంది. మనిషి నమ్మకాలకి, వాస్తవాలకి మధ్య ఉండే సన్నని గీతని , స్పష్టమైన వైరుధ్యాన్నీ రచయిత చక్కగా చిత్రించారు. ఎప్పటిలానే అనువాద కథ చదువుతున్నట్లు అనిపించలేదు. అనువాదం చేసిన గౌరి గారికి కూడా ఈ అభినందనలు వర్తిస్తాయి.

*కొడాలి మధుసూదన రావు, బొంబాయి*

శ్రీపాద గారి కథ 'అశ్వహృదయం'కి మేము సర్టిఫికెట్ ఇచ్చేవాళ్ళం కాదు కానీ అది చదువుతున్నంతసేపూ ఉత్కంఠభరితమైన జానపద చిత్రంలోని సన్నివేశాలని చూస్తున్నట్లు ఉంది. 70 సంవత్సరాల క్రిందటే పాత్ర చిత్రణలోనూ, సన్నివేశ చిత్రీకరణలోనూ అనితరమైన ప్రతిభని ప్రదర్శించారు కాబట్టే శ్రీపాద లాంటి వారు ఇప్పటికీ తెలుగు కథా ప్రపంచంలో సజీవంగా నిలిచిపోయారు. ఈ తరం కథా రచయితలు ఇలాంటి కథలలోని శిల్పాన్నీ, కథనాన్ని ఆకళింపు చేసుకుని అభ్యాసం చేస్తే మంచిది.

*రావెళ్ళ వెంకట రమణమూర్తి, పోర్ట్‌లాండ్*

మే నెల 'కౌముది' లోని అనగనగా మంచి కథ మాకు ఎంతో నచ్చింది. 70 సంవత్సరాల క్రిందటే ఇంత చక్కటి సరళమైన తెలుగులో , అతి తేలిక వాక్య నిర్మాణంతో, విజువల్ దృశ్యాలతో కథలు రాసిన నైపుణ్యానికి సుబ్రహ్మణ్య శాస్త్రిగారికి శిరసువంచి నమస్కారాలు చెయ్యాలి. ఇంతమంచి కథని చదివే అవకాశాన్ని కలిపించిన 'కౌముది' కి కృతజ్ఞతలు.

*ఎ.రమా సుందరి, చికాగో*

కస్తూరి మురళీ కృష్ణ గారి కథా సాగరమథనం ఆసక్తి దాయకంగా ఉంది. కనీసం ఓ డజన్ కథలనైనా పరిచయం చేస్తే బావుంటుందేమో. ఏవైనా లోపాలున్న కథని కూడా తీసుకుని వాటిని ఎలా సంస్కరిస్తే బావుంటుందో అన్న విషయాలు కూడా చర్చిస్తే బావుంటుందేమో - ఆలోచించండి.

*కె.వి.చలపతి, ఖతర్*

కథాసాగర మథనంలో ఈ నెల ఉత్తమ కథగా ప్రచురించిన పెద్దింటి అశోక్ కుమార్ గారి కథ చిట్ట చివరి పేరాతో తేరుకోలేని అనుభూతిని కలిగించారు. కథ ముగింపు ఎన్నో ఆలోచనలకి పునాది వేసింది. హేట్సాఫ్ టు ది రైటర్..!

*జంపని కిరణ్‌కుమార్, లాంగ్ బీచ్ , కాలిఫోర్నియా*

కథాసాగరమథనంలోని ఉత్తమ కథ సూటిగా సాగని మాండలీకంతో కాస్త ఇబ్బంది పెట్టినా పట్టువదలకుండా చివరికంటా చదివాక కథలోని గొప్పతనం అర్థమైంది. సంస్కారానికి మనిషి అంతస్థులతో సంబంధం లేదని విషయాన్ని కొత్తకోణంలో చెప్పిన రచయితకి అభినందనలు.

*ఐ. రమాదేవి, వాషింగ్టన్ డి.సి*

ఈనెల కౌముది లోని కథలన్నీ మా మనసులో గూడు కట్టుకుని కదలనంటున్నాయి. ముఖ్యంగా 'సజీవ బంధాలు' , ' వలయం'. మీ ఎంపికని ఎప్పటిలానే అభినందించకుండా ఉండలేక పోతున్నాం. వెబ్‌లో ఇంత క్వాలిటీ ఉన్న రచనలని అందిస్తున్న పత్రికల్లో 'కౌముది' ని ముందు వరుసలో నిలబెట్టవచ్చు.

*బిక్కవోలు సుబ్బలక్ష్మి, విజయవాడ*

మే సంచికలోని 'ఈ నెల ప్రత్యేకం' లో రావూరు సత్యనారాయణ గారి గురించి చదివి చాలా విషయాలు తెలుసుకున్నాము. ఇలాంటి అరుదైన విశేషాలు అందించడంలో మీకు మీరే సాటి. మీ కృషి అమోఘం..!

*ఎస్.వి. రమేష్ బాబు, జెర్మనీ*

అలనాడు ఆంధ్రప్రభలో వచ్చిన ఆషామాషీ గురించి ఇప్పుడు కౌముదిలో వచ్చిన వ్యాసం చదివిన నా ఆనందానికి అవధులు లేవు. నాకింకా గుర్తుంది అప్పట్లో సంపాదకుడి పేరు నీలం రాజు వెంకట శేషయ్య. అందులో రావూరు గారి ఈ శీర్షిక కూడా తప్పని సరిగా చదివే వాళ్ళం. 65 సంవత్సరాల ఈ వయసులో ఆ జ్ఞాపకాలని నెమరేసుకోడం ఒక మధురమైన అనుభూతి. ఆ రోజుల్లో సత్యనారాయణ గారి గురించి ఇన్ని విశేషాలు మాకు తెలియవు. ఇప్పుడు మీ పత్రికా ముఖంగా తెలుసుకుని చాలా సంతోషించాము.

*ఎన్.కె.ఎస్. శ్రీనివాసాచార్యులు, గుడివాడ*

ఈ ‘వెన్నెల కాటేసింది‘ నవలతో మమ్మల్ని తియ్యటి కాటు వేస్తున్నారు రచయిత గొల్లపూడి గారు. కథలోని పాత్రల మధ్య పెరుగుతున్న సైకలాజికల్ గేమ్ చివరికి ఎలాంటి మలుపు తిరుగుతుందోనని ఆత్రంగా వుంది. ఎప్పుడెప్పుడు మళ్ళీ నెల వస్తుందా అని ఎదురుచూడక తప్పడంలేదు.

*మంగళగిరి కుసుమ కుమారి, మినియాపోలిస్*

ఏమండోయ్..ఈ వెన్నెల కాటేసింది సస్పెన్స్ తట్టుకోలేక పోతున్నాం. అంతా ఒకేసారి చదివే అవకాశం ఏమైనా ఉందేమోనని ఈ నవలకోసం హైదరాబాదులోని బుక్ షాప్స్ అన్నీ వెదికాం. చివరికి గొల్లపూడి గారికి కూడా ఇ-మెయిల్ ఇచ్చాక తెల్సింది, ఇది అవుటాఫ్ ప్రింట్ అనీ అందుకే మీరు నెలనెలా మమ్మల్ని ఊరిస్తున్నారనీ.. సర్లెండి ఏం చేస్తాం..అయ్యే వరకూ ఆగక తప్పదు కదా!

*రాంబాబు, రవి కిరణ్, సురేష్, ఖైరతాబాద్, హైదరాబాద్*

ఈ నెల ‘వెన్నెల కాటేసింది‘ లో శారద పాత్ర ప్రవేశం కొత్తమలుపు తిప్పింది. అలానే హీరో సుబ్బులు పట్ల తన ప్రేమని తెలియచేస్తూ ‘తన పట్ల ప్రేమ బచ్చలి పాదలా‘ అల్లుకుంది అనడం ఎంతో నేటివిటీని తెచ్చింది. బెంగాలీ ఆంటీ బచ్చలి కూర ఎపిసోడ్ కూడా బావుంది.

*పురాణం కాశీ విశ్వనాథ్, వేన్ స్టేట్ యూనివర్సిటీ, డిట్రాయిట్*

సినిమాల్లో విలన్ వేషాలు వేసిన మారుతి రావు గారు 40 ఏళ్ళ క్రిందట ఇంత చక్కటి నవల రాసారంటే నమ్మశక్యంగా లేదు. అద్భుతం..అమోఘం.. ఇంతకంటే ఈ నవలని ప్రశంసించడానికి మాటలు తెలియడం లేదు.

*చెన్నూరి లక్ష్మీ ప్రసన్న, రాజమండ్రి*

నవల ముందు మాటలో రాసినట్లే ప్రతి నెలా ‘చావు తప్పితే చాలు‘ సస్పెన్స్‌ని మరింతపెంచుతూ నిజంగానే మాకు గుండెదడ పెంచుతోంది. పాత భాగాలన్ని మళ్ళీ చదివాను. ఎక్కడా ఏం జరుగుతోందో క్లూ దొరకడం లేదు. నిజంగానే దయ్యం ఉందా? లేకుంటే ఎవరు అలా చేస్తున్నారు? ఐతే అవన్నీ ఎలా సాధ్యం? నాకు తెలుసు మీరు వచ్చే నెల.. వచ్చే నెల అని ఊరిస్తారని ఐనా ఉత్కంఠ ఆపుకోలేక నాకు నేనే ప్రశ్నలు వేసుకుంటున్నాను.

*రమణమూర్తి పెద్దాడ, చికాగో*

మల్లాది గారి కొత్త సీరియల్ ఎత్తుగడే బావుంది. వారు రాసిన ముందు మాటలు కూడ చాలా ఇంట్రెస్టింగ్ గా వున్నాయి. సస్పెన్స్ ఏమీ అనిపించడం లేదు కానీ సంఘటనలు చదివిస్తున్నాయి.

*నండూరి కోమలాదేవి, గుంటూరు*

మిసెస్ పరాంకుశం చక్కటి ఆర్ట్ సినిమాకి సరిపోయే కథలా అనిపిస్తోంది. కొంతకాలం క్రిందట ఏదో సినిమా పోర్టల్‌లో చదివాను 'పూరి జగన్నాథ్ గారు ఈ నవల హక్కులు కొన్నార'ని. నిజమేనా?

*గొల్లపల్లి లీలారాణి, వాంకూవర్, కెనడా*

'వస్తాను నేస్తం..' అంటే వెళ్ళిపోతుందనా లేక తిరిగి వస్తుందనా? ఎందుకంటే చాల మంది వెళ్ళిపోయేప్పుడు 'వస్తానండీ..' అంటారు. ఈ కథ తిరిగే మలుపులు చూస్తుంటే మల్లికా , సత్యమూర్తి కలుస్తారని అనిపించినా మళ్ళి మలుపులు పెడుతున్నారు. అందుకే 'వస్తాను..'అంతే రావడమా, వెళ్ళడమా?

*అచ్యుతుని రాంభద్రయ్య, హైదరాబాదు*

మే నెల కౌముదిలోని 'కిటికీలో ఆకాశం' అద్భుతంగా ఉంది. ముఖ్యంగా రచయిత రచనా శైలి చాలా కొత్తగా ఉంది. ప్రతి వాక్యం ఎంతో ఆలోచించి శిల్పంలా చెక్కినట్లు అనిపిస్తోంది. చివరలోని రాధిక, చైతన్యల మధ్య జరిగిన సంఘటనలూ, వాటిని అల్లిన తీరూ అమోఘం.! ఎంతో ఎక్స్‌పీరియెన్స్‌డ్ రైటర్‌లా వున్నారు విప్లవ్ గారు. హేట్సాఫ్ టు హిమ్...

*అంబటి లలిత, రాధిక, సుశీల - ఫీనిక్స్, అరిజోనా*

కొన్ని సీరియల్స్‌లో కొన్ని వాక్యాలని రచయితలే బోల్డ్ లెటర్స్‌లో ప్రింట్ చెయ్యమని అడుగుతున్నారో లేక మీరే వేస్తున్నారో కానీ మాకు చాలా ఆకర్షణీయంగా ఉంటోంది. సూదంటురాయి లాంటి వాక్యాలు , మళ్ళీ మళ్ళి చదువుకోడానికి సులువుగా ఉంటోంది. ముఖ్యంగా ఈ నెల 'కిటికీలో ఆకాశం' నవలలో 'మనసు ఒక శాడిస్టు. కష్టకాలాల్లోనే తీపిజ్ఞాపకాలు గుర్తుకు తీసుకొచ్చి ఇబ్బంది' పెడుతుంది..' అన్న వాక్యం ఎంత సత్యమో..! అది చదువుతుంటే నా జీవితంలో జరిగిన ఎన్నో సంఘటనలు గుర్తుకు వచ్చాయి.

*పి.ఎస్.మూర్తి , విజయవాడ*

ఈ నెల 'శివాని' సీరియల్ చాలా సాదా సీదాగా జరిగిపోయింది. కొన్ని సంఘటనలు కథాగమనానికి ఏ మాత్రం దోహదం చెయ్యలేదు. ఊరికే పేజీలు పెరిగాయి కానీ కథలో బిగువుని పెంచలేక పోయాయి. వచ్చే సంచికల్లోనైనా 'శివాని' మాకు మరింత వడిగా కనిపిస్తుందని ఆశిస్తున్నాము.

*కొమరవోలు సత్యవతి, కెనడా*

'పడమట సూర్యోదయం' లో కథాంశం ఇంకా పెరగాలి. శైలి చాలా బాగా చదివించేలా ఉన్నా కథ పరంగా 'ఇంతేనా' అన్న నిరుత్సాహం కలిగిస్తోంది. రచయిత్రి గారు ఈ సూచనని సహృదయంతో స్వీకరిస్తారని ఆశిస్తున్నాము.

*ఎ.వి. చలపతి రావు - ఐడాహో*

'కొత్త పాటలు - తేనె ఊటలు'లో హరిప్రియ గారు ముందు మాటలో వ్రాసినట్లు, ఈ కాలంలో మంచి సాహిత్య విలువలున్న పాటల్ని ఎంపిక చెయ్యడం సాహసమే. ఐనా నెలకో మంచి పాటని ఎన్నుకుని పరిచయం చేస్తున్నందుకు వారిని అభినందించాలి. విశ్లేషణ కూడా మరీ గాఢంగానూ, క్లుప్తంగానూకాకుండా మధ్యే మార్గంగా వ్రాస్తున్నారు. చదివిస్తోంది. పాట ఆడియో ఇవ్వడం కూడా బావుంది.

*కాశీనాధుని సత్యశ్రీనివాస్, విశాఖపట్నం*

'సితార-సినీతార' లో పాత చిత్రాల పోస్టర్స్ చూస్తుంటే 30 ఏళ్ళ క్రిందటి మా పల్లెటూరి టూరింగ్ టాకీస్ గుర్తొస్తోంది. ఆ డిజైన్లూ, పేర్లూ అప్పట్లో వాల్ పోస్టర్స్ మీద చూసి ఏదో దేవలోకం మనుషుల్ని చూస్తున్నట్లు ఊహించుకునే వాళ్ళం. పాత రోజులు నెమరేసుకోవడం ఎప్పుడూ బావుంటుంది కదా..

*రామ నర్సయ్య ఆర్.ఆర్. వి, చెన్నై*

ఒక విషయం అబ్జర్వ్ చేశాన్నేను. 'మామంచి టీచర్లు' శీర్షిక కౌముది ప్రారంభ సంచిక నుంచీ ఉంది కదూ.! ఒక్క నెల కూడా బ్రేక్ రాకుండా ఈ శీర్షికని నిర్వహించడం మీకే చెల్లింది (అఫ్ కోర్స్ ఏ శీర్షికా బ్రేక్ రావడం లేదనుకోండీ) అలానే ఈ శీర్షికలకి కాంట్రిబ్యూట్ చేసే పాఠకులని గమనిస్తుంటే మీ కౌముదికి ఎంత ప్యాట్రనేజ్ ఉందో తెలుస్తోంది. మంచి పత్రికలకి మంచి పాఠకులు ఆటోమేటిక్‌గా వస్తారనడానికి 'కౌముది' పత్రికే ఋజువు!

*టి.జి.కె.మూర్తి ,అడిలాయిడ్ ఆస్ట్రేలియా*

'ఫింకి పోయింది గురూ..' అంటు మమ్మల్ని కడుపుబ్బ నవ్వించారు హాస్య రచనా చక్రవర్తి చిట్టెన్ రాజుగారు. ఎప్పుడో జంధ్యాల సినిమాల్లో సుత్తి వీరభద్రరావు లాంటి పాత్రలు ఇలాంటి విచిత్రమైన పదాలు వాడి హాస్యపు జల్లులు కురిపించేవి. అలాంటి కోవలోకే ఈ 'ఫింకి పోవడం' చెందుతుందేమో. అది చదివిన వద్దనుంచీ మిత్రుల దగ్గర నేనూ 'ఫింకి పోవడం' వాడుతున్నాను.

కె.ఎస్.గురునాథ్ ప్రసాద్, శాక్రిమెంటో

చిట్టెన్ రాజు గారు..ఎవరు ఎప్పుడు ఎలా 'ఫింకి పోయినా' మీ కాకమ్మ కబుర్లు మాత్రం ఎప్పటికీ మమ్మల్నిలానే నవ్వించాలని మా కోరిక, ఆశ, ప్రార్థన.

పెద్దింటి వాసుదేవ రావు, హైదరాబాదు

'ఫింకి పోయింది' అంటూ టెంకి జెల్ల కొట్టిన చిట్టెన్ రాజు గారు, మళ్ళీ ఈ నెలలో తన హాస్య రచనా విశ్వరూపాన్ని చూపించారు. గుడ్ ఆర్టికిల్..!

రావూరి బ్రహ్మ కుమార్, కువైట్

డొక్కా శ్రీనివాస ఫణి గారి టేకిట్ ఈజీ చదివాక కేలిఫోర్నియా నుంచీ శ్రీధర్ అన్న పేరుతో ఏ ఫోన్ కాల్ వచ్చినా బ్లాక్ చేసేలా నా ఫోన్ ని ప్రోగ్రామ్ చేసుకున్నాను. ఎక్కడన్నా అనుకోకుండా పార్టీల్లో ఈ శ్రీధర్ కవి కనిపిస్తే మాత్రం మళ్ళీ ఫణి గారి సహాయం తీసుకోవాల్సిందే

ఈ నెల టేకిట్ ఈజీ లోని 'గంధర్వకోకిల' చదివాక పడి పడి నవ్వామని చెప్పడం చర్విత చరణమే ఔతుంది. శ్రీనివాస ఫణి గారికి మా ధన్యవాదాలు.

*కందాళ రాఘవాచార్యులు, విస్కాన్సిన్*

ఈనెల అమెరికాకమ్మ కథలు, టేకిట్ ఈజీ రెండూ ఒకదానితో ఒకటి పోటీ పడి మరీ మమ్మల్ని నవ్వించాయి. ఇద్దరు రచయితలనీ అభినందించి తీరాలి.

*కొల్లి రఘునాథ్, న్యూఢిల్లీ*

దశిక శ్యామల గారి 'అమెరికా ఇల్లాలి ముచ్చట్లు'లో మా హృదయాన్ని మాకే చూపిస్తున్నారు. అతి చిన్న విషయాలే అనిపించేవి మహిళల హృదయాల్లో ఎంత ప్రభావాన్ని చూపిస్తాయో అనే విషయాన్ని క్లుప్తంగా, ఘాటుగా, సున్నితంగా చెబుతున్నారు.

*కె.ఎల్. సుధారాణి, ఫుల్లర్‌టన్, కాలిఫోర్నియా*

బలభద్రపాత్రుని రమణి గారి 'కాలమ్ దాటని కబుర్లు'లో పెళ్ళి విశేషాలు చదివి చిన్నప్పుడెప్పుడో చూసిన అలాంటి దృశ్యాలన్నీ కళ్ళముందు కదిలాయి. అప్పటి కల్మషరహితమైన అలవాట్లు ఇప్పుడెక్కడ ఉన్నాయి.? మెహందీ, డాన్సులతో ఈ నాటి పెళ్ళిళ్ళలో ఏది సంప్రదాయమో, ఏది అధునాతనమో తెలీకుండా పోయింది. ఏమైనా మా కాలం మళ్ళీ రాదు.. ఈ తరానికి మా కాలం అర్థం కాదు.

*సంధ్యారాఘవ్, బెంగుళూరు*

'కౌముది'లో కాలమ్ వ్రాస్తున్న బలభద్రపాత్రుని రమణి గారు ఇటీవలే రెండు మూడు సినిమాలకి కథ, మాటలు వ్రాస్తున్నారని చదివాను. అంత బిజీ రైటర్లు కూడా 'కౌముది' లో నెలనెలా క్రమం తప్పకుండా కాలమ్ వ్రాస్తున్నారంటే 'కౌముది' పట్ల వారికున్న అభిమానాన్ని అర్థం చేసుకోగలం. బహుశ రచయితలకి మీరిచ్చే గౌరవమే మీ కౌముదిని ఇలా రచయితల, పాఠకుల పత్రికగా నిలబెడుతోందేమో.. కీపిట్ అప్..!

*పోలవరం సూర్యమణి, ఆస్టిన్, టెక్సాస్*

## మృత్యుంజయుడి గారి కథ 'చివరకు మిగిలేది' కి రచయిత నేరుగా అందుకున్న కొన్ని స్పందనలు

'చివరకు మిగిలేది' కథ చదివిన తరువాత నాకు చాలా మంచి విషయయాలు అవగతమయ్యాయి. నేను చదువుకునే రోజుల్లో 'ఇకీరు' అనే జపనీస్ సినిమా చూసాను. ఆ సినిమాలో ఓ గవర్నమెంట్ ఆఫీసరు ఎలాంటి బాధ్యత లేకుండా గడిపి చివరిలో కాన్సర్ అని తెలిసి చనిపోయే ముందు సమాజానికి ఏదైనా చెయ్యాలని తలచి, ఒక స్లం ఏరియాలో పార్క్ ఏర్పరిచి ఆ పార్కులో చనిపోతాడు. నాకు మరల ఆ సినిమా గుర్తు చేసారు. మంచి కథకు ప్రాణం పోసినందుకు ధన్యవాదములు.

*కృష్ణ అక్కులు (క్యూపర్టినో, కాలిఫోర్నియా)*

'చివరకు మిగిలేది' కథ చాలా బాగుంది. రచయిత నైపుణ్యం బాగుంది. ధన్యవాదములు

*హేమ వెంపటి (క్యూపర్టినో, కాలిఫోర్నియా)*

'చివరకు మిగిలేది' చాలా మంచి కథ. రచయిత చాలా నైపుణ్యం కనబర్చాడు.

*వంగూరి చిట్టెన్ రాజు (టెక్సాస్)*

'చివరకు మిగిలేది' కథ చాలా చాలా బావుంది.

*బలభద్రపాత్రుని రమణి (హైదాబాదు)*

'చివరకు మిగిలేది' కథలో రచయిత చాలా చక్కగా చిత్రీకరించాడు. అమెరికాలో ఉండి కూడా మీరు తెలుగు సాహిత్యాన్ని నిలబెట్టటానికి చేస్తున్న కృషి అభినందనీయం.

*డా. తిరునగరి యాదగిరిస్వామి (బొంబాయి)*

'చివరకు మిగిలేది' కథ అద్భుతంగా ఉంది. కథ మలచిన తీరు శ్లాఘనీయం. కథలో రెండు ముఖ్యమైన పాయింట్లు ఉన్నాయి. ఒకటి, స్థితప్రజ్ఞుడు మరణాన్ని ఎలా ఎదుర్కొంటాడు. రెండవది, ఒక సామాన్యుడు ఆఖరి గడియల్లో తన భార్యను ఎలా గుర్తు చేసుకుంటాడు. రెండవ పాయింటు హృదయాన్ని తాకింది. కథపేరు ఇంకొంచెం ఆశాజనకంగా ఉంటే బావుండేదేమో.

*కొండా వెంకట్ (శాన్ హోసే, కాలిఫోర్నియా)*

'చివరకు మిగిలేది' కథ ఒక సున్నితమైన అంశాన్ని చాలా చక్కగా చిత్రీకరించింది. Pancreatic cancer తో బాధపడి చనిపోయిన Carnegie Mellon University ప్రొఫెసర్, రాసిన పుస్తకాన్ని గుర్తుకు తెచ్చింది.

*అపర్ణ గునుపూడి (పాలోఆల్టో, కాలిఫోర్నియా)*

'చివరకు మిగిలేది' కథలో రచయిత చాలా మంచి పనితనాన్ని ప్రదర్శించాడు. జీవితాన్ని చక్కగా స్పృశించాడు.

*బొబ్బా రాజేశ్వరి (హైదాబాదు)*

'చివరకు మిగిలేది' కథ హృదయాన్ని తాకేదిగా ఉంది. కథనం చాలా బావుంది.

*రావు తల్లాప్రగడ (శాన్ హోసే, కాలిఫోర్నియా)*

'చివరకు మిగిలేది' కథ చదివిన తర్వాత చలించిపోయాను. జీవితంపట్ల సంపూర్ణ అవగాహన ఉంటేగాని అంతటి లోతైన కథలు రాయలేరు.

*మానస రావు (ఫ్రీమాంట్, కాలిఫోర్నియా)*

ఒక చాలా మంచి కథ (చివరకు మిగిలేది) చదివాను.

*ఒద్దిరాజు శ్రీకాంత్ (హైదాబాదు)* ♣ ♣ ♣